teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక


## వీధి కుక్కల కేసులో కీలక పరిణామం

విచారణలో ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు

రాష్ట్రాల సీఎస్‌లు హాజరు అవ్వడంపై మినహాయింపు

ఆదేశాలను నవంబర్ 7న వెల్లడిస్తామని స్పష్టం

.. వివరాలు 5లో




ములుగు | సంపుటి : 04 | సంచిక : 132 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 4 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## నేటి నుంచి పరీక్షలను బహిష్కరిస్తున్నాం

- ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటన
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై విద్యా సంస్థల నిరసన
- రూ. 5 వేల కోట్లు విడుదలయ్యే వరకు సమ్మె కొనసాగింపు
- నవంబర్ 8న సిబ్బంది సమావేశం
- నవంబర్ 11న 10 లక్షల మంది విద్యార్థులతో సభ




02

## ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలి

- ప్రభుత్వాన్ని, ఈసీని ప్రశ్నించిన ధర్మాసనం
- స్థానిక ఎన్నికల నిర్వహణపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- నోటిఫికేషన్ సస్పెన్షన్‌పై హైకోర్టులో విచారణ
- ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ఈసీ వెల్లడి
- తదుపరి విచారణ నవంబర్ 24కి వాయిదా




02




# ఘోర ప్రమాదం

### బస్సును ఢీకొట్టిన టిప్పర్ లారీ
### మృతదేహాలు కంకర కింద సమాధి

హైదరాబాద్- బీజాపూర్ హైవేపై విషాదం

అతివేగం, ప్రమాదకర మలుపే ప్రమాదానికి కారణం

సీఎం రేవంత్, స్పీకర్ ప్రసాద్ కుమార్ దిగ్భ్రాంతి

తక్షణ సహాయక చర్యలకు ఆదేశం

21 మంది మృతుల్లో 11 మంది మహిళలు, ఏడాది పాప



02

కర్నూల్ బస్సు ప్రమాదం మరువక ముందే మరో విషాదకర వార్త ఇది. చేవెళ్లలో ఘోర ప్రమాదం జరిగింది. బస్సులో సురక్షితంగా ప్రయాణిస్తున్న వారిపైకి మృత్యు శకటంలా దూసుకొచ్చింది లారీ. ఏం జరుగుతుందో తెలిసేలోపే ప్రాణాలుపోయాయి.

## ఎస్ఎల్‌బీసీ పనులు రెండేళ్లలో పూర్తి చేస్తాం



సీఎం రేవంత్ రెడ్డి హామీ

3 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు లక్ష్యం

నాగర్ కర్నూల్, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలలో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల ప్రజానీకానికి తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఎస్ఎల్‌బీసీ పనులను రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి

మిగతా 2 లో



02

### 83 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల
## రొయ్య పిల్లల పంపిణీ

నవంబర్ 20 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్లకు ఆదేశం

చేపలు, రొయ్య పిల్లల పంపిణీపై మంత్రి వాకాటి శ్రీహరి సమీక్ష

### రోడ్డు ప్రమాదాల నివారణపై
## మంత్రి పొన్నం సమీక్ష



- లారీలు కంకర, ఇసుక తీసుకెళ్లేటప్పుడు టార్పలిన్ కప్పుకోవాలి
- బస్సులు, స్కూల్ బస్సులు ఫిట్‌నెస్, పర్మిట్‌లపై ప్రత్యేక దృష్టి
- రవాణాశాఖ అధికారులకు కఠిన చర్యల కోసం ఆదేశం
- ప్రమాదాలపై నిరంతరం చర్యలు తీసుకోవాలని సూచన
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

02

### సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్ట్‌లపై
## సుప్రీంకోర్టు సీరియస్



- కఠిన చర్యలకు సుప్రీంకోర్టు పిలుపు
- రూ. 3,000 కోట్లు కొల్లగొట్టడంపై దిగ్భ్రాంతి వ్యక్తం

న్యూ ఢిల్లీ, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లను

మిగతా 2 లో

### పీజేటీఏయూ – వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ
## కీలక ఒప్పందం

- రాష్ట్ర విద్యార్థులకు ఆస్ట్రేలియాలో బీఎస్సీ చదివే అవకాశం
- దేశంలోనే తొలిసారి సంయుక్త కోర్సు
- 40 మంది విద్యార్థులకు ఏడాది పాటు డబ్ల్యూఎస్లో యూ విద్య
- అగ్రి రోబోటిక్స్, ఏఐ పరిశోధనల్లోనూ అవగాహన

02



### పత్తి కొనుగోళ్లపై సీసీఐ కొత్త నిబంధనలు సడలించాలి

ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి రైతులకు తీవ్ర నష్టం

పాత విధానమే కొనసాగించాలని విజ్ఞప్తి

కేంద్రానికి రాష్ట్ర మంత్రి తుమ్మల లేఖ

.. వివరాలు 5లో

### జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో
## నేతల మధ్య మాటల యుద్ధం

పీజేఆర్ కుటుంబంపై పోటీ వివాదం

రేవంత్ రెడ్డి విమర్శలకు కేటీఆర్ కౌంటర్

హైదరాబాద్, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్‌ఉపఎన్నిక ప్రచారం వేడెక్కింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన అగ్రనేతలు రంగంలోకి దిగి ప్రచారం చేస్తున్నారు. ఓవైపు సీఎం రేవంత్ రెడ్డి, మరోవైపు కేటీఆర్, ఇంకోవైపు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విస్తృతంగా క్యాంపెయినింగ్ చేస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ


మిగతా 2 లో



# ఘోర ప్రమాదం

తెలంగాణ బ్యూరో, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): కర్నూల్ బస్సు ప్రమాదం మరువక ముందే మరో విషాదకర వార్త ఇది. చేవెళ్లలో ఘోర ప్రమాదం జరిగింది. బస్సులో సురక్షితంగా ప్రయాణిస్తున్న వారిపైకి మృత్యు శకటంలా దూసుకొచ్చింది లారీ. ఏం జరుగుతుందో తెలిసేలోపే ప్రాణాలుపోయాయి. టర్నింగ్ పాయింట్ ప్రయాణికుల ప్రాణాలను గాల్లో కలిపింది. అతివేగమే ఇంతమంది ప్రాణాలు పోవడానికి కారణమైంది. టిప్పర్ లారీలోని కంకరే ఎక్కువ మంది ప్రాణాలు పోవడానికి కారణమైంది. కంకర ఒక్కసారిగా మీద పడటంతో ప్రయాణికులు ఎక్కువమంది చనిపోయారు. పది మందికిపైగా కంకర కిందే సమాధి అయ్యారు. ఈ ఘటనలో 21 మంది మృతి చెందారు. మృతుల్లో 18 మంది ప్రయాణికులు, ఇద్దరు బస్సు, టిప్పర్ డ్రైవర్లు ఉన్నారు. ఏడాది పాప సహా 11 మంది మహిళలు, 9మంది పురుషులు మృతి చెందారు. 24 మందికి గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. హైదరాబాద్ -బీజాపూర్ హైవేపై ఈ ప్రమాదం జరిగింది. తాండూరు డిపో బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో జేసీబీతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద స్థలం దగ్గర ప్రమాదకర మలుపు ఉంది. ఓవర్ స్పీడ్‌తో వచ్చిన టిప్పర్ వేగంగా వచ్చి బస్సును ఢీకొట్టింది. మీర్జాగూడ రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి చెందారు. ఘటనాస్థలానికి అధికారులు వెళ్లాలని సీఎం ఆదేశించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలన్నారు సీఎం రేవంత్. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సీఎస్, డీజీపీలను





ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని సీఎం వారితో మాట్లాడారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజీ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్. ఈ సంఘటనపై అధికారులతో మాట్లాడిన స్పీకర్ ప్రసాద్ కుమార్ కి తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తున్న బస్సును రాంగ్ రూట్ లో ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టినట్లు తెలిపారు. క్షతగాత్రులకు తక్షణమే వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని, తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించాలని ఆదేశించారు.

## 83 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లల పంపిణీ



హైదరాబాద్, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ రూ.122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను, 10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని ఆదేశించారు. టీ-మత్స్య యాప్‌లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.

## సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్టులపై సుప్రీంకోర్టు సీరియస్

మొదటి పేజీ తరువాయి

ఎదుర్కోవడానికి కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు సోమవారం పిలుపునిచ్చింది. ఈ సమస్యను ఉక్కు పడికిలితో పరిష్కరిస్తామని పేర్కొంది. ఇటీవల దేశంలో పెచ్చుమీరుతున్న డిజిటల్ అరెస్టులపై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా హోం మంత్రిత్వ శాఖ, సీబీఐ సీల్డ్ కవర్ నివేదికను జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఎదుట ఉంచారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక్క మనదేశంలోనే డిజిటల్ అరెస్టు బాధితుల నుంచి రూ.3వేల కోట్లు కొల్లగొట్టడం దిగ్భ్రాంతికరం అని ఇప్పుడు వీటిని మనం తీవ్రంగా తీసుకోకపోతే ఈ నేరగాళ్లు పెచ్చుమీరిపోతారని వ్యాఖ్యానించింది. వీటికి అడ్డుకట్టవేసేలా కఠినచర్యలు తీసుకోవాలని నిశ్చయించుకున్నామని పేర్కొంది. సాంకేతిక, ఆర్థిక విభాగాలు మరింత సమర్థవంతంగా పని చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని హెచ్చరించింది. ఇలాంటి కేసుల్లో బాధితులు ఎక్కువగా వయోధికులే ఉన్నారని ఇది అత్యంత దయనీయమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనానికి వెల్లడించారు. ఇలాంటి కేసులను పరిష్కరించేందుకు కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక విభాగం పని చేస్తోందని దీనిపై పలు చర్యలు తీసుకుంటున్నామని తుషార్ మెహతా వాదించారు. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు వివరాలు దాఖలు చేసేందుకు సమయం కావాలని కోర్టును కోరారు. వాదనలు విన్న సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణ నవంబర్ 10కి వాయిదా వేసింది.

**సుమోటోగా కేసు విచారణ:**


డిజిటల్ అరెస్టుల విషయంలో సుప్రీంకోర్టు సుమోటోగా ఓ కేసును విచారిస్తోంది. గత విచారణ సందర్భంగా డిజిటల్ అరెస్టు మోసాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ తరహా మోసాల్లో డిజిటల్ కేటుగాళ్లు తమను తాము పోలీసు, సీబీఐ, ఈడీ అధికారులుగా చెప్పుకుంటూ తప్పుడు కోర్టు ఆదేశాలు చూపిస్తూ అమాయకులను టార్గెట్ చేస్తున్నారని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి సైబర్ నేరాలు వ్యవస్థలో ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీస్తాయని ధర్మాసనం హెచ్చరించింది. డిజిటల్ మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ఎఫ్ఐఆర్ వివరాలు, దర్యాప్తు పురోగతి, ఫిర్యాదుల సంఖ్య వంటి సమాచారం అందించాలని కోర్టు అన్ని రాష్ట్రాలు, యూటీలను ఆదేశించింది. ఈ అంశం మీద సీబీఐ దర్యాప్తు చేపట్టాలా వద్దా అనే అంశాన్ని కోర్టు నిర్ణయించే అవకాశం ఉందని. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది.



## ఎస్ఎల్‌బీసీ పనులు రెండేళ్లలో పూర్తి చేస్తాం

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిరంతరాయంగా సాగుతున్న ఎస్ఎల్బీసీ సొరంగం కూలి 8 మంది సజీవ సమాధి అయినా నేపథ్యంలో నిలిచిపోయిన పనులను చేపట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, దేవరకొండ ఎమ్మెల్యే వాల్లు నాయక్ తదితరులతో కలిసి టన్నెల్‌ను పూర్తి చేసుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలను గురించి హెలి మాగ్నెటిక్ సర్వే వివరాలను నిపుణులతో కలిసి పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. 1983లో మంజూరు అయిన ఎస్ఎల్బీసీ 2004- 05 సంవత్సరాలలో రెండువేల కోట్ల అంచనాలతో పనులు ప్రారంభం అయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఈ ప్రాజెక్టును పూర్తి చెయ్యలేదు అని ముఖ్యమంత్రి చెప్పారు. ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, హరీష్ రావు పాలమూరు, నల్గొండ జిల్లాలకు తీరని అన్యాయం చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. 42 కిలోమీటర్లు ఉన్న ఎస్ఎల్బీసీ ఇంకా 9.8 కిలోమీటర్ల పొడవున్న పొడవున టన్నెల్ పనులను కొనసాగించే క్రమంలో టన్నెల్‌లో కూలిపోవడంతో పనులు ఆగిపోయాయి. ఇప్పుడు ఆ పనులను పూర్తి చేయాలి అన్న ఉద్దేశంతో అత్యాధునిక ఏరియల్ ఎలక్ట్రో మాగ్నెటిక్ ద్వారా సర్వే చేయిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. 800 మీటర్ల నుండి 1000 మీటర్ల లోపల వరకు ఉన్న పరిస్థితులను అంచనా వేయడానికి అవకాశం ఉంటుంది అన్నారు. ఎస్ఎల్బీసీకి 4600 కోట్లు మంజూరు అయ్యాయి. ఈ విధులతోనే పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 811 పీఎంసీల నికర జలాలలో 512 టీఎంసీల నికర జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేటాయించి మనకు మాత్రం 299 టీఎంసీలు చాలు అని ఒప్పందం కుదుర్చుకున్నారు. పైగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో చేపట్టిన ఒక్క ప్రాజెక్టు పనిని కూడా పూర్తి చేయలేదు. ఇప్పుడు మనము పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడానికి



ప్రయత్నాలు చేస్తూ ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తుంది అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా నుండి ఎంపికైన నేను రాష్ట్ర ముఖ్యమంత్రిగా, నల్గొండ జిల్లా నుండి ఎంపికైన ఉత్తమ్ కుమార్, కోటిరెడ్డి వెంకట్రెడ్డి మంత్రులుగా ఉన్నారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టులను పూర్తి చేసుకోకుంటే మమ్మల్ని ప్రజలు క్షమించరు. ఇప్పుడు చేసుకోకుంటే ఎప్పటికీ చేయలేము. ఎవరు అడ్డు వచ్చినా ప్రాజెక్టులను పూర్తిచేసే తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## నేటి నుంచి పరీక్షలను బహిష్కరిస్తున్నాం

హైదరాబాద్, అక్టోబర్ 03 (తీన్మార్ న్యూస్): ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో సోమవారం నుంచి ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థలు నిరవధిక బంద్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, బీఈడీ తదితర వృత్తి విద్యా, డిగ్రీ కళాశాలలు బంద్‌కు ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య పిలుపునిచ్చింది. తాజాగా సమాఖ్య మరో నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి పరీక్షలను బహిష్కరిస్తున్నామని ప్రకటించింది. ఈ నెల 8న హైదరాబాద్‌లో కాలేజీల సిబ్బందితో సమావేశం అవుతున్నట్లు తెలిపింది. ఈ నెల 11 వ తేదీన 10 లక్షల మంది విద్యార్థులతో సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. మా డిమాండ్స్‌ను నెరవేర్చేవరకు బంద్ జరుగుతుందని ప్రైవేట్ విద్యా సంస్థల సమాఖ్య చైర్మన్ రమేష్ బాబు తెలిపారు. బాకాయిల్లో 50 శాతం ఇస్తేనే బంద్ విరమిస్తామని, రూ.5 వేల కోట్లు ఇచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని గత రెండు నెలలుగా ప్రభుత్వాన్ని ప్రైవేట్ విద్యా సంస్థల సమాఖ్య డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వానికి మొత్తం రూ. 9 వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. గతంలో జరిగిన చర్చల్లో దీపావళిలోగా రూ.1,200 కోట్లు విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. అయితే ఇందులో ప్రభుత్వం రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేసింది. మిగతా రూ.900 కోట్లు వెంటనే విడుదల చేయాలని పలుమార్లు కోరినా ప్రభుత్వం సానుకూల స్పందన లేకపోవడంతో ప్రైవేట్ విద్యా సంస్థల సమాఖ్య సమ్మె నోటీసు ఇచ్చింది.

## ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలి

హైదరాబాద్, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి విడుదల చేసిన నోటిఫికేషన్‌ను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సస్పెండ్ చేస్తూ అక్టోబర్ 9న ఉత్తర్వులు జారీ చేసి విషయం తెలిసిందే. అయితే, ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మరోసారి విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వంతో పాటు, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. అయితే, వాదనల సందర్భంగా ప్రభుత్వం తరఫు న్యాయవాది ఎన్నికల నిర్వహణపై బెంచ్‌కు తమ అభిప్రాయం తెలిపేందుకు మరింత గడువు కావాలని కోరారు. మరోవైపు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా తెలిపింది. దీంతో కేసులో తదుపరి విచారణకు ధర్మాసనం ఈ నెల 24కు వాయిదా వేసింది.

## పీజేటీఏయూ - వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ కీలక ఒప్పందం




హైదరాబాద్, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య నేతృత్వంలో విశ్వవిద్యాలయం డీన్స్ బృందం సిడ్నీలోని వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయాన్ని సోమవారం సందర్శించింది. డబ్ల్యూఎస్యూ వీసీ, ప్రెసిడెంట్ జార్జ్ విలియం ఏఓ, ఇతర అధికారులతో పీజేటీఏయూ బృందం అనేక అంశాలపై విస్తృత చర్చలు జరిపింది. బీఎస్సీ (అగ్రికల్చర్) కోర్సుని సంయుక్తంగా అందించేందుకు వీలు కల్పించే కీలక ఒప్పందం పై రెండు విశ్వవిద్యాలయాల ఉపకులపతులు సంతకాలు చేశారు. దేశంలోనే తొలిసారిగా అందించే ఈ నాలుగేళ్ల సంయుక్త కోర్సులో విద్యార్థులు మూడేళ్లు రాజేంద్రనగర్ లోని కళాశాలలోనూ, మరో ఏడాది డబ్ల్యూఎస్యూ లోనూ విద్యను అభ్యసించే అవకాశం ఈ ఒప్పందం ద్వారా కలుగుతుంది. సుమారు 40 మంది తెలంగాణ విద్యార్థులు ఏడాది పాటు డబ్ల్యూఎస్యూ లో చదువుకునే అవకాశాన్ని ఈ ఒప్పందం కల్పించనుందని పీజేటీఏయూ ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. అదే విధంగా ఆసక్తి కలిగిన విద్యార్థులు మరో ఏడాది చదివి ఎంఎస్సీ డిగ్రీ పొందే అవకాశం ఉందని జానయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజేటీఏయూ లో చేపట్టిన వివిధ సంస్కరణల్లో భాగంగా ఈ ఒప్పందం ద్వారా విద్య, పరిశోధన విభాగాల్ని ప్రముఖ అంతర్జాతీయ సంస్థలతో అనుసంధానించి సంయుక్త పరిశోధనలు చేపట్టే అవకాశం కలుగుతుందని జానయ్య వివరించారు. ఈ సంయుక్త డిగ్రీ కోర్సులో ఇప్పటికే 25 మంది విద్యార్థులు చేరారని త్వరలో మరో 10 మంది చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో ఈ కోర్సుని నిర్వహించనున్నట్లు జానయ్య తెలిపారు. అదేవిధంగా పీజేటీఏయూ అధికారుల బృందం డబ్ల్యూఎస్యూ లోని వివిధ అధునాతన ప్రయోగశాలల్ని, పరిశోధనా విభాగాల్ని సందర్శించింది. వ్యవసాయ రంగంలో అగ్రి రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిశోధనలకు సంబంధించి కూడా రెండు విశ్వవిద్యాలయాల మధ్య అవగాహన కుదిరిందని అల్దాస్ జానయ్య వివరించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో "నేతల మధ్య మాటల యుద్ధం"

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ నేతలు, ప్రభుత్వ వైఫల్యాలు చూపిస్తూ బీఆర్ఎస్ నేతలు, మాకూ ఒక అవకాశం ఇవ్వండంటూ బీజేపీ నేతలు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

అయితే శనివారం నాటి జూబ్లీహిల్స్ ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పీజేఆర్ మరణానంతరం ఆయన గౌరవార్థం ఎన్నిక ఏకగ్రీవం చేయాలని టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్ నిర్ణయిస్తే బీఆర్ఎస్ మాత్రం పోటీలో అభ్యర్థిని పెట్టిందని మండిపడ్డారు. పీజేఆర్ కుటుంబంపై పోటీకి అభ్యర్థిని నిలబెట్టి దుష్ట సంప్రదాయాన్ని బీఆర్ఎస్ తీసుకొచ్చిందని సీరియస్ అయ్యారు. తాజాగా పీజేఆర్ కుటుంబంపై పోటీగా అభ్యర్థిని నిలబెట్టడంపై కేటీఆర్ వివరణ ఇచ్చారు. ఓ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. కుటుంబం గురించి కుటుంబ విలువల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడితే దరిద్రంగా ఉంటుంది. పీజేఆర్ మీద రేవంత్ రెడ్డికి ఇప్పుడు ప్రేమ పొంగుకొచ్చింది. కానీ 2023 ఎన్నికల్లో పీజేఆర్ కొడుకు విష్ణువర్ధన్‌కు ఎందుకు టికెట్ ఇవ్వలేదు. కంటోన్మెంట్ ఎన్నికల్లో గద్దరన్న కూతురికి ఎందుకు ఇవ్వలేదు. రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు ఆయన మామ జైపాల్ రెడ్డిని బూతులు తిట్టాడు. ఇప్పుడు ప్రేమ చూపిస్తున్నాడు. రేవంత్ రెడ్డిలాగా అవకాశవాద రాజకీయాలు చేయడం మాకు రాదు. మా పార్టీ సభ్యులు అందరినీ కుటుంబ సభ్యుల్లా చూసుకుంటాం. మా సిద్ధాంతాలు, మా విధానాలు మాకు ఉంటాయి అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

## వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి



సంగెం, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): సోమవారం హనుమకొండ జిల్లా సంగెం మండల కేంద్రంలో మరియు బిక్కోజి నాయక్ తండ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న మరియు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఏ గ్రేడ్‌కు రూ. 2389, కామన్ రకానికి రూ.2369ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17 శాతం మాయుచర్ ఉండాలి అని అన్నారు. మొక్కజొన్నలకు క్వింటాలకు రూ 2400 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. నాణ్యత ప్రమాణాలను అనుసరించి వరి %ఁ% మొక్కజొన్నలకు కనీసం మద్దతు ధర పొందాలని సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.అనంతరం బిక్కోజి నాయక్ తండ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ మరియు విద్యుత్ లైన్లను ప్రారంభించారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): సోమవారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధరను పొందాలని అన్నారు.8 నుండి 12 శాతం వరకు తేమ శాతం ఉండడం వలన రైతులు నష్టపోతున్నారని 20 శాతం తేమ ఉండే విధంగా కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ఎకరాకి 7 క్వింటాళ్లు కొనుగోలు చేయాలనే నిబంధన కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి, 12 క్వింటాలు కొనుగోలు చేసేలా రైతుకు సహకరించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, అధికారులు వెంటనే సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించేలా సహకరించాలని అధికారులను కోరారు. అంతకుముందు కనీస మద్దతు ధర పోస్టర్ ను ఆవిష్కరించారు.

## సింగరేణి యాజమాన్యం తీరుపై టీబీజీకేఎస్ తీవ్ర ఖండన

### వెంటనే సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి యాజమాన్యం తాజాగా కొంతమంది మస్టర్లు నెలలో 20 కంటే తక్కువగా విధులు చేసిన వారిని కుటుంబ సభ్యులతో కలిసి కౌన్సిలింగ్ కోసం గనుల వద్దకు రావాలని పేర్లతో కూడిన నోటీసు బోర్డులు వేయడం పట్ల కార్మికుల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది. ఈ చర్యను టీబీజీకేఎస్ భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ రత్నం అవినాష్ తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ కార్మికుల పేర్లు బోర్డుపై వేయడం, కుటుంబ సభ్యులను పిలవడం చాలా అవమానకరమని, ఇది కార్మికుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని తెలిపారు. ఇది ముమ్మాటికి గుర్తింపు సంఘం వైఫల్యమేనని, గుర్తింపు సంఘానికి తెలియకుండా ఇటువంటి సర్క్యులర్ రావడం ప్రశ్నార్థకమని పేర్కొన్నారు.అదేవిధంగా, అండర్‌గ్రౌండ్ (UG) కార్మికులు నెలలో 16 మాస్టర్లు చేయకపోతే, సర్ఫేస్ (Surface) కార్మికులు 20 మాస్టర్లు చేయకపోతే వారి పేర్లను నోటీసు బోర్డుల్లో ఉంచినట్లు తెలిసింది. అంతేకాదు, కొంతమంది 19 మాస్టర్లు చేసి ఒక లీవ్ పెట్టుకున్నప్పటికీ, వారి పేర్లను కూడా బోర్డుపై ఉంచడం కార్మికుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని టీబీజీకేఎస్ నాయకులు తెలిపారు. ఇలాంటి నిర్ణయాలు కార్మికులను అవమానపరచే విధంగా ఉన్నాయని, ఒకవేళ ఎవరికైనా ఆరోగ్య సమస్యలు లేదా కుటుంబ అవసరాల కారణంగా విధులు మిస్ అయినా, వారిని ఇలా ప్రజా అవమానానికి గురిచేయడం మానవతా విలువలకు విరుద్ధమని అన్నారు. కార్మికుల మనోభావాలు దెబ్బతినకుండా తక్షణమే ఆ నోటీసులను వెనక్కి తీసుకోవాలని, ఆ సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలని టీబీజీకేఎస్ డిమాండ్ చేసింది. యాజమాన్యం కార్మికుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ, ఉద్యోగ భద్రత, పని పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.ఇప్పటికే ఈ నిర్ణయంపై కార్మికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, గుర్తింపు సంఘం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తింపు సంఘం మౌనం పాటించడం బాధాకరమని, ఇది యాజమాన్యానికి మద్దతుగా వ్యవహరించినట్లే అని విమర్శించారు. టీబీజీకేఎస్ ఈ అంశంపై పోరాటానికి సిద్ధంగా ఉందని, కార్మికుల గౌరవం కాపాడడమే తమ ప్రధాన ధ్యేయమని నాయకులు స్పష్టం చేశారు. కార్మికుల గౌరవం కోసం న్యాయం కోసం టీబీజీకేఎస్ ఎప్పుడూ ముందుంటుంది అని భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ రత్నం అవినాష్ తెలిపారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి

### రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి

### నవంబర్ 20 నాటికి చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి

### మత్స్యశాఖపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్






మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 03: చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో(స్థానిక సంస్థలు) తో కలిసి పాల్గొన్నారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ 122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను, 10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్, శ్రీనివాస్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ప్రతి సోమవారం గ్రీవిన్స్ లో ప్రజల నుండి స్వీకరించే వినతులకు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి గ్రీవిన్స్ లో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా డోర్నకల్ మండలం తోడేళ్ల గూడెం గ్రామానికి చెందిన చల్లా పుల్లయ్య వెన్నారం గ్రామ శివారులోని తనకు వారసత్వం గా సంక్రమించిన తన సర్వే నంబర్ లో గల భూమిని తన సోదరులు అక్రమంగా పట్టా చేసుకొని పాస్ బుక్ పొందారని, అట్టి సర్వే నంబర్ వారికి చెందినది కాదని, అట్టి భూమిని సర్వే చేపించి తనకు న్యాయం చేయాలని కోరారు. డోర్నకల్ మండలం అమ్మపాలెం బంజర గ్రామానికి చెందిన డబల్ బెడ్ రూం లబ్ధిదారులు 4 సంవత్సరాల క్రితం ప్రభుత్వం వారు ఇచ్చిన ఇండ్లకు మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక ప్రాంతానికి చెందిన ఇస్లావత్ ఫన్నీ గతంలో నాలా కన్వర్షన్ కోసం చాలానా కట్టి అనివార్య కారణాల వలన అట్టి నాలా కన్వర్షన్ ను క్యాన్సిల్ చేయడం జరిగిందని అట్టి డబ్బులు ఇప్పించగలరని కోరారు. మహబూబాబాద్ పట్టణం గోపయ్య నగర్ ప్రాంతానికి చెందిన ఎస్.జ్యోతి తను ఉన్నత చదువులు చదివి నిరుద్యోగురాలిగా ఉన్నానని, తన భర్త రోజు వారీ కూలీ పనితో ఇద్దరు పిల్లల పోషణ ఆర్థికంగా చాలా భారంగా ఉందని దయతో తనకు ఉపాధి శిక్షణ శాఖ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాన్ని ఇప్పించి ఆదుకోవాలని కోరారు. కేసముద్రం మునిసిపాలిటీకి చెందిన సట్ల నర్సయ్య కేసముద్రం గ్రామపంచాయతీ పరిధిలో తప్పుడు సరిహద్దులు చూపించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని కోరారు. నరసింహులపేట మండలం రామన్న పేట గ్రామానికి చెందిన పొదిళ్ల అరుణ తాము బేస్ మెంట్ వరకు పూర్తి చేసిన ఇందిరమ్మ ఇళ్లు బిల్లును త్వరగా ఇప్పించాలని కోరారు. ఈ విధంగా నేడు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖ లకు సంబంధించి ( 89 ) వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు. ఈ గ్రీవిన్స్ లో జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఏ. మధుసూధనరాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, హౌ సింగ్ పి.డి.రాజయ్య, డి.ఈ.ఓ దక్షిణామూర్తి, సర్వే ల్యా%శీ%డ్ అధికారి నరసింహమూర్తి, డి.డి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, , సివిల్ సప్లై డి.ఎం. కృష్ణవేణి, మెప్మా అధికారి విజయ, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఉపాది శాఖ అధికారి రజిత, డి.ఏ.ఓ. విజయ నిర్మల,మైనార్టీ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ, ఎల్.డి. ఎం యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో హెూమియో వైద్య శిబిరం




మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): సోమవారం మహబూబాబాద్ నందు గల మార్వాడి భవన్ నందు ప్లెక్సీ పూల్ వయోమిత్ర హెూమియో వైద్య శిబిరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ దుష్ఫలితాలు లేని హెూమియో మందులను ప్రజలు ఆదరించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ వర్గాల ప్రజల ఆరోగ్యాల పైన దృష్టి కేంద్రీకరించి అనేక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారన్నారు. ఈ శిబిరంలో జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ పి కిరణ్ కుమార్, వైద్యులు శ్రీకాంత్ శ్రీ మాధవి క్యాంప్ ఇంచార్జ్ రామకృష్ణ చైతన్య, మమత, ప్రీతి, శ్రేయ, వంశీ, డీపీఎం శ్రవణ్ మరియు సిబ్బంది మేరీ దీవన పద్మ వీరన్న తదితరులు మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి

## రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి




ములుగు జిల్లా, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పాల్గొన్నారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ 122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభి యోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ మాట్లాడుతూ జిల్లాలో 2 రిజర్వాయర్లు,8 పెరినియల్ చెరువులు మరియు 478 సీజనల్ చెరువుల లో ఒక కోటి యాభై ఐదు లక్షల చేప పిల్లల పంపిణీ /విడుదల తేదీ:06.10.2025 నుండి ప్రారంభిస్తున్నాము అని తెలియజేయడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి తోడేటి సల్మాన్, పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 44 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 46 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 08, పెన్షన్ 05, ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్ కుంబంకు డాక్టరేట్

## ప్రకటించిన పరిక్షల నియంత్రణ అధికారి



హనుమకొండ కేయు, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయ హ్యూమన్ రిసోర్స్ మానేజ్మెంట్ విభాగ పరిశోధకుడు రవీందర్ కుంబంకు విశ్వవిద్యాల య పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ రవీందర్ కుంబం బ్రాండ్ బిల్డింగ్ అఫ్ ఆర్గనైజేషన్ విత్ కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం. విద్యాసాగర్ రెడ్డి పర్యవేక్షణలో పూర్తీ చేసారు. డాక్టర్ రవీందర్ కుంబం మధ్యప్రదేశ్ లోని, ఇండోర్ లోని, ఖర్గొని లోని ఎన్.టి.పి.సి ప్లాంట్ లో పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రవీందర్ కుంబం అబినందించారు.

# హరీష్ రావుని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



హనుమకొండ, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవలే మృతిచెందగా హైదరాబాద్ లోని వారి స్వగృహంలో వారిని పరామర్శించి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కార్యక్రమం




ములుగు జిల్లా, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కార్యక్రమం హెూటల్ రాయల్ ప్లాజా, ములుగు లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల శాఖ, హైదరాబాద్ అభివృద్ధి మరియు సౌకర్యాల కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ డిఎఫ్ఓ హైదరాబాద్ ప్రతినిధి శ్రీ దశరథ్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా జిఎం జిల్లా పరిశ్రమల కేంద్రం శ్రీ సిద్దార్థ రెడ్డి, ఎల్‌డిఎమ్ శ్రీ జయప్రకాశ్, సిపిఓ శ్రీ సర్దార్ సింగ్, మరియు ఎడ్, ఎస్సి కార్పొరేషన్ శ్రీ రవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పీఎం విశ్వకర్మ పథకంపై కళాకారులు, శిల్పకారులకు అవగాహన కల్పించడం. ఈ పథకం ద్వారా సాంప్రదాయ వృత్తిదారులు నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సహాయం మరియు మార్కెట్ అనుసంధానాలు పొందే అవకాశం ఉంటుంది. అతిథులు పథకం యొక్క ప్రయోజనాలను వివరించి, అర్హత కలిగిన కళాకారులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు, పారిశ్రామికవేత్తలు మరియు వివిధ శాఖల అధికారులు చురుకుగా పాల్గొన్నారు.

# నిలిచిపోయిన మద్యం దుకాణాల డ్రా





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఈ నెల 27న నిర్వహించిన మద్యం దుకాణాల డ్రాలో డ్ నిలిచిపోయిన రెండు మద్యం దుకాణాలకు ఓపెన్ టెండర్ ప్రక్రియలో భాగంగా సోమవారం ఐడిఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో షాపు నెంబర్ 49, 50 లకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డ్రా నిర్వహించారు. ఈ డ్రాలో షాప్ నెంబర్ 49 చల్వాయి కోసం 23 మంది దరఖాస్తులు చేసుకోగా సదర్ లాల్ అనే వ్యక్తికి దక్కింది. అదేవిధంగా షాపు నెంబర్ 50 గోవిందరావు పేటకు 20 మంది దరఖాస్తులు చేసుకోగా సమ్మక్క అనే మహిళకు దక్కింది. దరఖాస్తుదారుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టోకెన్ల ద్వారా నిర్వహించారు. ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న బిక్షపతిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



తాడ్వాయి, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని కన్నాయిగూడెం గ్రామానికి చెందిన పావురాల బిక్షపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ములుగు రోడ్డు లోని లలిత హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తాడ్వాయి మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాసరెడ్డి, రజిత తెలిపారు, తన భార్య పావురాల సుమలత రోడ్డు ప్రమాదంలో చనిపోవడం దురదృష్టకరమని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తున్నానని తెలిపారు..

# ఆర్టీసీ బస్సు ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి వ్యక్తం

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ**

**మృతుల కుటుంబానికి రూ.2 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన**

**క్షతగాత్రులకు రూ.50 వేలు పీఎం రిలీఫ్ ఫండ్**



తెలంగాణ బ్యూరో, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): మీర్జాగూడ ఆర్టీసీ బస్సు ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. అలాగే క్షతగాత్రులకు రూ.50 వేలు పీఎం రిలీఫ్ ఫండ్ నుంచి అందిస్తామన్నారు. కాగా ప్రమాదంలో చాలా వరకూ ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు, ముగ్గురు చొప్పున మరణించడంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. అచేతనంగా పడి ఉన్న తమ వారిని చూసి ఆస్పత్రుల్లో బోరున విలపిస్తున్నారు. తాండూరు వడ్డెరగల్లీకి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మరణించడంతో ఆ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. అనూష, సాయిప్రియ, నందిని ఈ ప్రమాదంలో మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బస్సు సామర్థ్యం 54 కాగా 70 మంది ఉన్నట్లు సమాచారం. టిప్పర్ లారీ ఓవర్ లోడుతో రావడంతో కంట్రోల్ చేయడం డ్రైవర్ కు కష్టంగా మారడం వల్ల ఘోర ప్రమాదం జరిగినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు.

# జూబ్లీహిల్స్‌లో మాకు టీడీపీ మద్దతు ఉంది

**ఎన్డీఏ కూటమిలోని పార్టీలన్నీ మద్దతు ఇస్తున్నాయ్**

**త్రిముఖపోటీలో బీజేపీ గెలుస్తుంది**

**జోస్యం చెప్పిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



హైదరాబాద్, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియా ప్రతినిధులతో సోమవారం చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో మాకు టీడీపీ మద్దతు ఉందని స్పష్టం చేశారు. టీడీపీ ఒక్కటే కాదని ఎన్డీఏ కూటమిలోని పార్టీలన్నీ తమకు మద్దతు ఇస్తున్నాయని చెప్పారు. ఎన్నికల వేళ తాము ఎప్పుడూ సర్వేలు చేయించుకోలేదని తాము సర్వేలను నమ్మే బ్యాచ్ కాదని ఇంటింటి ప్రచారాన్ని, బీజేపీ కేడర్‌ను నమ్ముతామని అన్నారు. 2023లో టికెట్ ఇస్తే గెలువని అజార్‌కు మంత్రి పదవి ఇచ్చారని విమర్శించారు. ఇది చేస్తాం అది చేస్తాం అని అమలుకు సాధ్యం కానీ హామీలు ఇవ్వడం మాకు చేతకాదని చేసే పనులే చెప్తామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎవరు మాట్లాడినా బీజేపీపై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్‌లో త్రిముఖపోటీ ఉంది కాబట్టి బీజేపీ గెలుస్తుందని జోస్యం చెప్పారు. ఈ ఉపఎన్నిక దేనికీ ప్రాధాన్యం కాదు ప్రజలు విజ్ఞులు ఎప్పుడు ఏ పార్టీని ఆదరించాలో వారికి తెలుసని అన్నారు. బీసీలకు న్యాయం జరగాలి. రాజకీయంగా ఎదగాలని తాను కోరుకుంటానని చెప్పారు. జూబ్లీహిల్స్‌తో పాటు బిహార్‌లో కూడా ఖచ్చితంగా గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు.

# వీధి కుక్కల కేసులో కీలక పరిణామం




న్యూ ఢిల్లీ, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): వీధి కుక్కల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వీధి కుక్కల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో జంతు సంక్షేమం, ప్రజా భద్రతల మధ్య సమతుల్యత కాపాడేందుకు దాఖలైన పిటిషన్‌పై సోమవారం మరోసారి జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు కేసులో తదుపరి ఆదేశాలను నవంబర్ 7న వెల్లడిస్తామని స్పష్టం చేసింది. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సీఎస్‌లు వ్యక్తిగతంగా హాజరు అవ్వడంపై మినహాయింపు నిచ్చారు. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియాను పిటిషనర్‌గా చేర్చాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు సూచించారు.

# కాల్పుల విరమణ మరో 6 నెలలు పొడిగింపు

**మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన**

**బీజేపీ శాంతిని భంగం చేసేలా చేస్తుందని ఆరోపణ**

**అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదల**



తెలంగాణ బ్యూరో, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో మావోయిస్టు పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న విషయం విదితమే. ఓ వైపు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లుగా ఇటీవల ఓ బహిరంగ సభలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే మరోసారి కాల్పుల విరమణపై సోమవారం మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు ఆ పార్టీ అధికారిక ప్రతినిధి జగన్ పేరిట ఓ లేఖ విడుదలైంది.

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా**

ఏప్రిల్, మే, జూన్ నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక వర్గాలు శాంతియుత వాతావరణం కొనసాగాలని పెద్దఎత్తున ఉద్యమాలు చేశారని జగన్ ఆ లేఖలో ప్రస్తావించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించిందని తెలిపారు. ఈ క్రమంలో గత మే నెలలో మేము 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటించామని పేర్కొన్నారు. అయితే, గడిచిన 6 నెలల కాలంలో అనుకున్న పద్ధతులను మా వైపు నుంచి అమలు జరిపి శాంతియుత వాతావరణం కొనసాగేలా వ్యవహరించామని తెలిపారు. ఇదే శాంతియుత వాతావరణం కొనసాగాలని తెలంగాణ సమాజం కోరుకుంటుందని అన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటిస్తున్నామని లేఖలో వెల్లడించారు. గతంలో కొనసాగిన విధంగానే తమ వైపు నుంచి శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తామని. ప్రభుత్వం వైపు నుంచి కూడా గతంలో వ్యవహరించిన విధంగానే ఉండాలని కోరుతున్నామని పేర్కొన్నారు.

**శాంతిని భంగం చేసేలా కేంద్రం ప్రయత్నాలు**

ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న శాంతియుత వాతావరణాన్ని భంగం చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. అలాంటి ప్రయత్నాలకు వ్యతిరేకంగా అన్ని పార్టీలు, అన్ని సామాజిక వర్గాలు, సంఘాలు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ఏక కంఠంతో కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరుతున్నామంటూ అధికార ప్రతినిధి జగన్ లేఖలో ప్రస్తావించారు.

# కాంగ్రెస్ విజయం ఖాయం

**జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై గాంధీ భవన్‌లో సమీక్ష**

**గెలుపే లక్ష్యంగా కృషి చేయండి**

**నాయకులకు మహేశ్ గౌడ్ దిశానిర్దేశం**



హైదరాబాద్, అక్టోబర్ 03 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపై గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జులు, బూత్ పరిశీలకులతో పాటు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి కొండా సురేఖ, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, సంపత్ కుమార్ ఎంపీలు ఎమ్మెల్యేలు, చైర్మన్‌లు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమైందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌కు మంచి అనుకూల వాతావరణం ఏర్పడిందని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరూ చిన్న తప్పిదం కూడా చేయొద్దని సూచించారు. ఎన్నికల వ్యూహాలు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమాన్ని చేసి చూపించామని అన్నారు. మనం చేసిన అభివృద్ధి పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటే మన విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. ఎన్నికల బాధ్యతలు తీసుకున్న నాయకులు వారి బాధ్యతలు ఎక్కడా చిన్న నిర్లక్ష్యం చేయకుండా పని చేయాలని సూచించారు. ఈ వారం రోజులు చాలా కీలకమని అన్నారు. ఇంటింటి ప్రచారం చేయాలి. మీరంతా చాలా అనుభవజ్ఞులైన నాయకులు మీరు ఓటర్లను ఎలా కాంగ్రెస్ వైపు నడపాలో మీకు బాగా తెలుసు గెలుపే లక్ష్యంగా, ప్రతీ నాయకుడు తానే అభ్యర్థిని అన్నట్టుగా పని చేయాలి. ఫలితం మనకు అనుకూలంగా రావడం ఖాయం. మంచి మెజారిటీ కూడా రావాలని దిశానిర్దేశం చేశారు.

# పత్తి కొనుగోళ్లపై సీసీఐ కొత్త నిబంధనలు సడలించాలి



హైదరాబాద్, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పత్తి కొనుగోళ్లపై సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) విధించిన కొత్త నిబంధనలను సడలించాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర టెక్స్‌టైల్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాలకు లేఖ రాశారు. సీసీఐ తాజాగా ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలి అని నిబంధన విధించిందని, ఇది పత్తి రైతులకు తీవ్ర నష్టం చేస్తోందని మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్లు సమర్పించిన నివేదికల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు నమోదయ్యాయని వివరించారు. ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా పత్తి రైతులు ఇప్పటికే నష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో సీసీఐ కొత్త పరిమితులు రైతాంగానికి అన్యాయమని తుమ్మల అభిప్రాయపడ్డారు. అలాగే తేమ శాతం 20 వరకు ఉన్న పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలని, కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన లేఖలో కోరారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పాత విధానంలోనే పత్తి కొనుగోళ్లు కొనసాగించాలంటూ మంత్రి విజ్ఞప్తి చేశారు. అలాగే తేమ శాతం 20 వరకు ఉన్న పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలని, జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి ఐఏఎస్, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మి భాయ్ తదితర ఉన్నతాధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై మంత్రి పొన్నం సమీక్ష



హైదరాబాద్, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): రవాణాశాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక జూమ్ సమావేశం నిర్వహించారు. స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలాంబర్తి, జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగకుండా రవాణాశాఖ అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్నెస్ ఉన్నప్పటికీ ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం వల్ల ప్రమాదం జరిగిందని అన్నారు. వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతున్నాయో చూడాలి. దానిని బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలని ఆదేశించారు.

రవాణాశాఖ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ సీరియస్‌గా, యాక్టీవ్‌గా ఉండాలి. ఘటన జరిగినప్పుడు దాడులే కాదు నిరంతరం యాక్షన్ ప్లాన్ ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ గౌరవాన్ని ప్రజల్లో ప్రభుత్వంలో పెంపొందించేలా ఉద్యోగులు పని చేయాలి. అందరూ ఎఫెక్టివ్‌గా పని చేయాలి. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రవాణాశాఖ అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను కంట్రోల్ చేయవచ్చు అని అన్నారు. ప్రజలకు వేధింపులు లేకుండా రవాణాశాఖ నిబంధనల ప్రకారం వ్యవహరించాలి. రవాణా శాఖలో కొత్తగా వచ్చిన ఉద్యోగులకు సీనియర్లు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలి. టిప్పర్ లారీలు ఇసుక, డస్ట్ తీసుకెళ్లేటప్పుడు టార్పలిన్ కప్పుకొని తీసుకోవాలి. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షణ చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ధ్యానం తరలింపుకు ఉపయోగించే వాహనాలపై వేధింపులకు గురిచేయొద్దు అని సూచించారు. కమర్షియల్ వాహనాలు, ప్రయాణికులను తరలించే వాహనాలు, మైన్స్ మినరల్స్ తరలించే వాహనాల్లో నిబంధనలు పాటించని వాహనాల్లో భారీ పెనాల్టీ తో పాటు కఠినచర్యలు తీసుకోవాలి.

నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు అందులో కార్గో సరుకులు తరలించిన కఠినంగా వ్యవహరించాలి. స్కూల్ బస్ ఫిట్నెస్, హైర్ బస్ ఫిట్నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు లారీలు వాటి ఫిట్నెస్ ఫర్మిట్‌లపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. వచ్చే రోడ్ సేఫ్టీ మంత్ ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి. దాని కన్నా ముందు ప్లాన్ ఆఫ్ యాక్షన్ అమలు చేయాలని ఆదేశించారు.

# రోజూ ఒక నారింజ పండును తప్పనిసరిగా తినాల్సిందే..



నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చలికాలం సీజన్ లో ఇవి మనకు మార్కెట్‌లో ఎక్కువగా దర్శనమిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో అత్యధిక మొత్తంలో లభించే పండ్లలో నారింజ పండు కూడా ఒకటి. నారింజ పండ్లను అనేక రకాలుగా తీసుకోవచ్చు. వీటిని నేరుగా అలాగే తినవచ్చు. లేదా జ్యూస్ చేసి తాగవచ్చు. ఇతర పండ్లతో కలిపి సలాడ్ రూపంలోనూ తినవచ్చు. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి నారింజ పండ్లను తినాలని వైద్యులు చెబుతుంటారు. ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. రోజూ కచ్చితంగా ఒక నారింజ పండును తినాలని, దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు ఈ పండ్లను కచ్చితంగా రోజూ తినాలని వారు చెబుతున్నారు.



**విటమిన్ సి..**


నారింజ పండ్లలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి అధికంగా లభించే పండ్లలో నారింజ పండు ముందు వరుసలో నిలుస్తుంది. ఒక మీడియం సైజు నారింజ పండును తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. విటమిన్ సి వల్ల చర్మానికి సైతం ఎంతో మేలు జరుగుతుంది. ఇది శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

నారింజ పండ్లను తినడం వల్ల విటమిన్ బి6 అధికంగా లభిస్తుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి నారింజ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ ఒక నారింజ పండును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లను తింటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నారింజ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**డయాబెటిస్ ఉన్నవారు కూడా..**

డయాబెటిస్ ఉన్నవారు సైతం నారింజ పండ్లను తినవచ్చు. ఇందులో భయం చెందాల్సిన పనిలేదు. నారింజ పండ్లను తింటే షుగర్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది అపోహే. ఇందులో నిజం లేదు. ఎందుకంటే నారింజ పండు గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 40గా ఉంటుంది. అందువల్ల ఈ పండును తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా ఈ పండ్లను రోజూ తినవచ్చు. ఇందులో సందేహించాల్సిన పనిలేదు. ఇక ఈ పండ్లలో సిట్రేట్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కిడ్నీల్లో స్టోన్లు ఏర్పడకుండా చూస్తాయి. అందువల్ల కిడ్నీ స్టోన్లు ఉన్నవారికి మేలు జరుగుతుంది. అలాగే మూత్రం పీహెచ్ స్థాయిలు సరైన రీతిలో ఉంటాయి. దీని వల్ల మూత్రాశయం, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా నారింజ పండును రోజుకు ఒకటి చొప్పున తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.



## రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే..

### ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?

ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. ఒకప్పుడు ప్రజలు శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు. రోజూ ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండేవారు. దీంతో వారికి చక్కని వ్యాయామం జరిగేది. దీని వల్ల వారు ఆరోగ్యంగా ఉండేవారు. వృద్ధాప్యం వచ్చినా శారీరక దారుఢ్యం ఉండేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులోనే అన్ని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం వ్యాయామం లేదా శారీరక శ్రమ లేకపోవడమే అని చెప్పవచ్చు. కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అయితే మనకు అనేక రకాల వ్యాయామాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా మంది తమకు సౌకర్యవంతంగా ఉండే వ్యాయామాలను చేస్తుంటారు. ఇక అలాంటి వ్యాయామాల్లో స్కిప్పింగ్ కూడా ఒకటి. దీన్నే రోప్ జంపింగ్ లేదా స్కిప్పింగ్ రోప్స్ అని కూడా పిలుస్తారు. ఈ వ్యాయామాన్ని చాలా మంది చేస్తుంటారు. అయితే దీన్ని రోజూ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

**గుండెకు చక్కని వ్యాయామం..**

స్కిప్పింగ్ ను రోజూ కనీసం 30 నిమిషాల పాటు చేస్తే ఎన్నో లాభాలు ఉంటాయని ఫిట్ నెస్ నిపుణులు చెబుతున్నారు. అయితే స్కిప్పింగ్ అసలు అలవాటు లేని వారు రోజుకు 30 నిమిషాలు చేయడం కష్టం అవుతుంది. కనుక ముందుగా 5 నిమిషాలతో ప్రారంభించాలి. క్రమంగా ఆ సమయాన్ని పెంచుతూ పోవాలి. దీని వల్ల రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేసే సామర్థ్యం వస్తుంది. ఇలా ఈ వ్యాయామం చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. స్కిప్పింగ్ వల్ల గుండెకు చక్కని వ్యాయామం అవుతుంది. దీన్ని అత్యుత్తమ, ఖర్చు లేని కార్డియో వ్యాయామంగా చెప్పవచ్చు. దీని వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా సక్రమంగా అవుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**కొవ్వు కరుగుతుంది..**

స్కిప్పింగ్ వల్ల శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. కార్బన్ డయాక్సైడ్ సులభంగా బయటకు వెళ్లిపోతుంది. స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు చక్కని వ్యాయామం అవుతుంది. ముఖ్యంగా పొట్ట, తొడలు, పిరుదులకు చక్కని వ్యాయామం అవుతుంది. దీంతో ఆయా భాగాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. శరీరం సన్నగా నాజూగ్గా మారుతుంది. కండరాలు దృఢంగా మారి చక్కని దేహ దారుఢ్యం సొంతమవుతుంది. శరీరంలో శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్ద కం పోతుంది. ఈ వ్యాయామం చేయడం వల్ల శరీరం లోని కొవ్వు సులభంగా కరిగిపోతుంది. రోజూ 30 నిమి షాల పాటు స్కిప్పింగ్ చేస్తే శరీరం సుమారుగా 300 క్యాలరీల వరకు శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. అధిక బరువు సులభంగా తగ్గుతారు.

**ఎముకల ఆరోగ్యానికి..**

స్కిప్పింగ్ చేయడం వల్ల చర్మం సైతం సురక్షితంగా ఉంటుంది. చర్మానికి రక్త సరఫరా పెరుగుతుంది. పోషకాలు లభిస్తాయి. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. చర్మం శుభ్రంగా మారుతుంది. ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. సాధారణంగా వయస్సు మీద పడే కొద్దీ ఎముకలు బలహీనంగా మారుతాయి. దీనికి క్యాల్షియం లోపం తోడైతే ఎముకలు పెళుసుగా మారి త్వరగా విరిగిపోయేందుకు అవకాశాలు ఉంటాయి. అయితే రోజూ స్కిప్పింగ్ చేస్తే వృద్ధాప్యంలో ఎముకల సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు తమ పరిశోధనల్లో తేల్చారు. స్కిప్పింగ్ చేయడం వల్ల వృద్ధాప్యంలో ఎముకలు చాలా బలంగా మారుతాయి. ఇలా ఈ వ్యాయామం మనకు ఎంతో మేలు చేస్తుంది. కనుక రోజూ స్కిప్పింగ్ చేయడం మరిచిపోకండి.

# అధిక బరువుతో అవస్థలు పడుతున్నారా..?

## అయితే ఈ పండ్లను రోజూ తినండి, ఎంతో మేలు జరుగుతుంది..!

ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం, గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.



**బెర్రీలు, యాపిల్..**

అధిక బరువు తగ్గేందుకు గాను బెర్రీ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సైతం బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదు అని అంటుంటారు. ఆ ప్రకారమే రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే శరీరంలోని కొవ్వును కరిగించుకుని అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గేలా చేయడంలో యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును నియంత్రణలో ఉంచుతుంది.

**గ్రేప్ ఫ్రూట్, పుచ్చకాయలు..**

అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారికి గ్రేప్ ఫ్రూట్ కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే బరువు తగ్గేందుకు అవకాశాలు ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. పుచ్చకాయలు మనకు కేవలం వేసవిలోనే కాదు, ప్రస్తుతం అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల పుచ్చకాయలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలిగి ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తినేలా చేస్తాయి. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది.

**పియర్స్, కివి, అవకాడో..**

పియర్స్ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మేలు జరుగుతుంది. ఈ పండ్లు కూడా బరువును తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ పండ్లలోనూ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. రోజూ ఒక కివి పండును తింటున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. కివి పండ్లను తింటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. రోజూ ఒక అవకాడోను తింటున్నా కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా బరువు తగ్గేందుకు కూడా దోహదం చేస్తాయి. ఇలా ఆయా రకాల పండ్లను తరచూ తింటుంటే అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు. ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం,

గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.

# ఉమెన్ ఇండియా క్రికెటర్స్‌కు బీసీసీఐ భారీ నజరానా

మహిళ క్రికెట్ లో విశ్వ విజేతగా నిలిచిన క్రికెట్ టీమ్ కు రూ. 51 కోట్ల రూపాయలు ప్రైజ్ మనీ ఇవ్వబోతోంది. ఇంతటి మొత్తాన్ని పురుషుల జట్లకు కూడా ఇప్పటివరకూ బీసీసీఐ ఇవ్వలేదు. అటు, గత ఎడిషన్‌తో పోలిస్తే ఈసారి ఐసీసీ కూడా ప్రైజ్ మనీనీ దాదాపు మూడు రెట్లు పెంచింది. దీంతో మన మహిళా క్రికెటర్లు పండుగ చేసుకోబోతున్నారు. ఇదే కాదు, భారత మహిళల విజయానికి ఇంకా ఎన్నో సంస్థలు భారీగా క్యాష్ రివార్డులు అందించేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ టోర్నీలో విజేత, రన్నరప్, ఇతర జట్ల కోసం మొత్తంగా ఐసీసీ 13.88 మిలియన్ డాలర్లు (రూ.123 కోట్లు) ప్రైజ్ మనీ పూల్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు, వరల్డ్ కప్ టోర్నీతో పోలిస్తే ఇది 297 శాతం ఎక్కువ. ఇక విజేతకు ఇచ్చే ప్రైజ్ మనీ కూడా గతంతో పోలిస్తే 239 శాతం మేర పెరిగింది. 2023 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన పురుష జట్టుకు ఇచ్చిన ప్రైజ్ మనీ కంటే ఇది అధికం. ఇక ఐసీసీ మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు చరిత్ర సృష్టించింది. శఫాలీ వర్మ అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్‌కు తొలి వరల్డ్‌కప్ టైటిల్ అందించింది. నాకౌట్ దశకు ముందు జట్టులోకి చివరి వేళ చేర్చబడిన శఫాలీ, ఫైనల్‌లో 87 పరుగులు సాధించి, తర్వాత కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పింది. ఆమెతో పాటు దీప్తి శర్మ కూడా అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చింది. ఫలితంగా భారత్ దీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న తొలి ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకుంది. లారా వోల్వార్డ్ శతకంతో పోరాడిన దక్షిణాఫ్రికా మరోసారి రన్నరప్‌గా ముగిసింది. భారత్ తొలి బ్యాటింగ్‌లో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. శతకం లేకుండా జట్టు సాధించిన మూడవ అతిపెద్ద స్కోరు ఇది. ఓపెనర్ స్మృతి మంధాన హిస్టరీ క్రియేట్ చేసింది. ఫైనల్‌లో చేసిన 45 పరుగులతో మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించింది. ఆమె ఈ సీజన్‌లో 434 పరుగులు చేసింది. ఇంతకుముందు ఈ రికార్డు లెజెండరీ బ్యాటర్ మిథాలీ రాజ్ పేరిట ఉండేది. 2017 ఎడిషన్‌లో మిథాలీ 409 పరుగులు చేసింది.






## గేమ్‌ఛేంజర్ దీప్తి శర్మ

భారత మహిళా క్రికెట్ జట్టు చిరకాల స్వప్నం సాకారమైంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ అద్భుత ప్రదర్శనతో భారత్ తొలిసారిగా మహిళల ప్రపంచకప్ కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఆదివారం నవీ ముంబయిలో జరిగిన ఫైనల్లో భారత్, దక్షిణాఫ్రికాను ఓడించి సరికొత్త చరిత్ర లిఖించింది.? ఫైనల్‌లో ఆల్?రౌండర్ ఆటతీరుతో రాణించిన దీప్తి శర్మ ఆటను ఎంత మెచ్చుకున్నా తక్కువే అవుతుంది. టోర్నీ మొత్తంలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. దీప్తి టోర్నమెంట్ మొత్తంలో 215 పరుగులు చేసి, 22 వికెట్లు పడగొట్టింది. ఈ అసాధారణ ప్రదర్శనకు గాను ఆమెకు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' పురస్కారం లభించింది. ఈ క్రమంలోనే ఆల్ రౌండర్ ప్రదర్శనతో దీప్తి కొన్ని అరుదైన రికార్డులను సొంతం చేసుకుంది. పురుషుల వరల్డ్ కప్‌లోనూ సాధ్యం కాని రికార్డును దీప్తి శర్మ సాధించి ప్రపంచ క్రికెట్ యవనికపై కొత్త చరిత్రను లిఖించింది. దీప్తి శర్మ పురుషులు, మహిళల ప్రపంచ కప్‌ల చరిత్రలో ఒకే ఎడిషన్‌లో 200కు పైగా పరుగులు, 20కిపైగా వికెట్లు సాధించిన మొట్టమొదటి క్రీడాకారిణిగా నిలిచింది. దీంతో ప్రపంచ క్రికెట్‌లో సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. బౌలింగ్‌లో దీప్తి ప్రత్యర్థులను ఓ ఆటాడేసింది. కీలకమైన ఫైనల్?లో దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఆర్డర్‌ను కూల్చింది. ఏకంగా 5/39 గణాంకాలతో అదరగొట్టింది. దీంతో ప్రపంచ కప్ ఫైనల్లో ఐదు వికెట్లు తీసిన భారత తొలి మహిళగా రికార్డు సృష్టించింది. ఈ టోర్నమెంట్‌లో దీప్తి 22 వికెట్లు తీసి, ప్రపంచకప్ సింగిల్ ఎడిషన్?లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్?గా రికార్డు కొట్టింది. ఈ క్రమంలోనే శుభాంగి కులకర్ణి, నీతూ డేవిడ్ (20 వికెట్లు) రికార్డును బద్దలు కొట్టింది. అలాగే, ఓవరాల్‌గా భారత తరఫున ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన వారిలో జులన్ గోస్వామి (43) తర్వాత 36 వికెట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఫైనల్‌లో భారత జట్టు విశ్వవిజేత కావడంలో దీప్తి శర్మ కీలక పాత్ర పోషించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఒకవైపు స్కోర్‌బోర్డ్‌ను పరిగెట్టిస్తూ మరోవైపు భాగస్వామ్యాలను నిర్మిస్తూ తమ మైండ్‌తో గేమ్ ఆడింది. బ్యాటింగ్‌లో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు జట్టుకు అండగా నిలిచి, 58 పరుగులు చేసి స్కోరు బోర్డును పటిష్టం చేసింది. టోర్నీ మొత్తంలో 215 పరుగులు చేసింది. అందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా ఫైనల్లో ఒత్తిడిని తట్టుకొని ఆమె చేసిన 58 పరుగులు ఎంతో అమూల్యమైనవి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టులో స్మృతి మంధాన (45), షఫాలీ వర్మ (87) శుభారంభం ఇచ్చారు. ఆ తర్వాత, దీప్తి శర్మ (58), రిచా ఘోష్ (34) మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్ 298/7 భారీ స్కోరు సాధించింది. అనంతరం 299 పరుగుల లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) అద్భుత సెంచరీతో పోరాడింది. సెమీఫైనల్లో 169 పరుగులు చేసిన వోల్వార్ట్, ఇక్కడ కూడా అదే ఫామ్‌ను కొనసాగించింది. అయితే, ఆమె సెంచరీ సాధించిన వెంటనే దీప్తి శర్మ తన 'గేమ్ ఛేంజింగ్' స్పెల్‌తో వోల్వార్ట్‌ను, ఆనర్ డెర్క్‌సెన్ (37)ను అవుట్ చేసింది. ఈ దెబ్బతో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, భారత జట్టు తమ క్రీడా చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, తొలి మహిళల ప్రపంచ కప్ ట్రోఫీని గెలుచుకుంది. ఈ విజయంలో దీప్తి శర్మ ప్రదర్శన చిరస్మరణీయంగా నిలిచింది.

## ప్రపంచ విజేతలపై ప్రశంసల వర్షం

భారత్ ప్రపంచ ఛాంపియన్?గా నిలిచింది. ఫైనల్?లో సౌతాఫ్రికాను ఓడించి సగర్వంగా కప్పును ముద్దాడంది. దీంతో ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళాల జట్టుపై ప్రశంసల జల్లు కురుస్తుంది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టీమ్?ఇండియాకు అభినందనలు తెలిపారు. మహిళల జట్టు అసమాన ప్రతిభ, అద్వితీయ ప్రదర్శనకు తగిన ఫలితం లభించిందని మోదీ అన్నారు. విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు అభినందనలు తెలిపిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము భారత అమ్మాయిలు చరిత్ర సృష్టించారని ఎక్స్ వేదికగా కొనియాడారు. 'మహిళల అసమాన ప్రతిభ, అద్వితీయ ప్రదర్శనకు తగిన ఫలితం లభించింది. ఈ గెలుపు మహిళల క్రికెట్‌ను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళుతుంది. ఫైనల్‌లో గొప్ప నైపుణ్యం, ఆత్మవిశ్వాసంతో ప్రదర్శన చేశారు. ప్లేయర్లందరికీ శుభాకాంక్షలు. ఈ చరిత్రాత్మక విజయం భవిష్యత్ తరాలను క్రీడలవైపు మళ్లిస్తుంది' అని మోదీ ట్వీట్ చేశారు. 'టోర్నీ ఆసాంతం ఆటగాళ్లు అసాధారణ సమష్టి కృషి, పట్టుదలను ప్రదర్శించారని మెచ్చుకున్నారు. ఈ చారిత్రాత్మక విజయం భవిష్యత్తు ఛాంపియన్లకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. భారత జట్టుకు శుభాకాంక్షలు' తెలిపిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా. "ఈ విజయం లక్షలాది మంది అమ్మాయిలకు స్ఫూర్తిదాయక మార్గాన్ని సుగమం చేస్తుందన్నారు. ఉమెన్ ఇన్ బ్లూ చరిత్ర సృష్టించింది"- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. 'అమ్మాయిల తెగువ, పోరాటం భారత్‌కు కీర్తిని తెచ్చిపెట్టాయని, వారు కేవలం ట్రోఫీని మాత్రమే పొందలేదని జాతీయ స్ఫూర్తిని రగిల్చారని ప్రశంసించారు. అమ్మాయిలు కేవలం కప్పును గెలుచుకోవడమే కాదు ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకున్నారని' కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొనియాడారు. భారత మహిళా క్రికెట్ ప్రయాణంలో ఇదోక అద్భుతమైన క్షణమని క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ అన్నాడు. దేశంలోని యువతులకు ఈ విజయం ప్రేరణగా నిలుస్తుందన్నారు. నిర్భయంగా, నమ్మకంతో ఆడిన ఆట ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేసిందని స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ అన్నాడు. ప్రశంసలకు వారంతా పూర్తి అర్హులు అని ఈ విజయం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. రెండు దశాబ్దాల కలను హర్మన్‌ప్రీత్ బృందం నిజం చేసిందని భారత మహిళ క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ అన్నారు. చారిత్రాత్మక విజయం సాధించిన భారత జట్టుకు ఐసీసీ ఛైర్మన్ జై షా అభినందనలు తెలిపారు. భారత మహిళల క్రికెట్ ప్రయాణం అద్భుతంగా సాగుతోందన్నారు. విజేతగా నిలిచిన భారత జట్టుకు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ అభినందనలు తెలిపారు. హర్మన్ బృందం భారత మహిళ క్రికెట్‌లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించిందని మైక్రోసాఫ్ట్ సత్య నాదేళ్ల కొనియాడారు. మ్యాచ్‌ను ఆస్ట్రేలియాలో సిరీస్ ఆడుతున్న భారత పురుషుల జట్టు చాలా ఆసక్తికరంగా వీక్షించింది. కోచ్ గౌతమ్ గంభీర్, పేసర్ బుమ్రా, రింకు సింగ్ తదితరులు మ్యాచ్ చూస్తున్న దృశ్యాన్ని బీసీసీఐ షేర్ చేసుకున్నారు.




## షెఫాలీ వర్మ అరుదైన రికార్డులు

మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 ఫైనల్లో అరుదైన రికార్డును టీమిండియా ఓపెనర్ షఫాలీ వర్మ చేజార్చుకుంది. నవంబర్ 2న నవీ ముంబైలోని డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచులో ఇండియా స్టార్ ఓపెనర్ షెఫాలీ వర్మ ఫైనల్‌లో సెంచరీ చేయడంలో విఫలమైంది. అయితే షఫాలీ 87 పరుగులు చేసి మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు తన ఖాతాలో వేసుకుంది. ఫైనల్‌లో సెంచరీ చేసింటే ఈ ఘనత సాధించిన తొలి భారతీయ క్రికెటర్ రికార్డు ఆమె ఖాతాలో చేరేది. ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. 2017 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో భారత ఓపెనర్ పూనం రౌత్ చేసిన 86 పరుగులే ఇప్పటివరకూ అత్యధికం. తాజాగా షఫాలీ వర్మ 87 పరుగులతో వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచింది. ఈ మ్యాచులో షఫాలీ వర్మ బంతితోనూ అద్భుతం చేసింది. కీలక సమయంలో బౌలింగ్ చేసి రెండు వికెట్లు పడగొట్టింది. వరల్డ్ కప్ ఫైనల్లో రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసింది. వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో హాఫ్ సెంచరీ చేసిన యంగెస్ట్ ఉమెన్ బ్యాటర్‌గా షఫాలీ వర్మ రికార్డులు క్రియేట్ చేసింది. భారత విధ్వంసకర ఓపెనర్ షెఫాలీ వర్మ దక్షిణాఫ్రికాతో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో 78 బంతుల్లోనే 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 87 పరుగులు చేసింది. షెఫాలీ దూకుడుగా ఆడుతూ ఇండియాకు మంచి ఆరంభం ఇచ్చింది. మరో ఓపెనర్ స్మృతి మంధానాతో కలిసి మొదటి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. షెఫాలీ తన దూకుడైన బ్యాటింగ్‌తో దక్షిణాఫ్రికాను ఒత్తిడిలోకి నెట్టింది. ఈ క్రమంలో షఫాలీ.. అయాబోంగా ఖాకా బౌలింగ్‌లో సునే లూస్‌కు క్యాచ్ ఇచ్చి ఔటైంది.

## భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచారు

**ట్వీట్ చేసిన టీమిండియా క్రికెటర్ కోహ్లీ**



మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో విజేతగా నిలిచిన భారత మహిళల జట్టుపై టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ విజయంతో ఎన్నో తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడాడు. ఈ గెలుపుతో ప్రతీ భారతీయుడు గర్వ పడుతున్నాడని, ఈ విజయానికి భారత అమ్మాయిలు పూర్తి అర్హులని పేర్కొన్నాడు. ఈ మేరకు కోహ్లీ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్‌ను షేర్ చేశాడు. ప్రపంచకప్‌తో ఉన్న మహిళల జట్టు ఫొటోను కూడా పంచుకున్నాడు.'భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచారు. మీ ఫియర్‌లెస్ క్రికెట్, ఆత్మ విశ్వాసంతో ప్రతి భారతీయుడి గర్వించేలా చేశారు. మీరు అన్ని ప్రశంసలకు అర్హులు. ఈ క్షణాన్ని పూర్తి స్థాయిలో ఆస్వాదించండి. హర్మన్ సేన అద్భుత ప్రదర్శన కనబర్చింది. జై హింద్.'అని విరాట్ కోహ్లీ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీతో పాటు క్రీడా, సినీ, రాజకీయ ప్రముఖులు కూడా భారత విజయాన్ని సోషల్ మీడియా వేదికగా కొనియాడారు.'1983 సంవత్సరం ఒక తరాన్ని పెద్ద కలలు కనడానికి, వాటిని నెరవేర్చుకునేందుకు స్ఫూర్తినిచ్చింది. నేడు మన మహిళల క్రికెట్ అద్భుతమైన విజయాన్ని అందుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న యువతులు బ్యాట్, బాల్ పట్టి మైదానంలో అడుగుపెట్టడానికి, తాము కూడా ఒక రోజు ట్రోఫీని గెలవగలమనే నమ్మకం కలిగిలే ఈ విజయం స్ఫూర్తినిచ్చింది. భారత మహిళల క్రికెట్ ప్రయాణంలో ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. టీమిండియా చాలా బాగా ఆడింది. దేశం మొత్తం గర్వపడేలా చేసింది.'అని సచిన్ ట్వీట్ చేశాడు. భారత మహిళల జట్టు కేవలం చరిత్ర సృష్టించలేదని, భవిష్యత్తులో ఆడపిల్లలకు స్ఫూర్తినిచ్చే ఒక మహత్తర వారసత్వాన్ని నెలకొల్పారని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నాడు. 'భారత క్రికెట్‌కు ఇదో చారిత్రక ఘట్టం. మన మహిళల జట్టు పట్టుదల, ఓర్పు, విశ్వాసంతో ఏదైనా సాధిస్తుందని ప్రంపంచానికి చూపించారు. వారికి నా అభినందనలు'అని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశాడు. 'ఈ జట్టు చూపిన అసాధారణ ధైర్యం, విశ్వాసం అద్భుతం. మీరు దేశం మొత్తాన్ని గర్వపడేలా చేశారు. ఛాంపియన్స్, మీకు హృదయపూర్వక అభినందనలు'అని టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేర్కొన్నాడు.

## యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్

**లెఫ్టార్మ్ స్పిన్నర్ నల్లపురెడ్డి శ్రీచరణి**



దిగ్గజ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని టీమిండియా మహిళల జట్టు లెఫ్టార్మ్ స్పిన్నర్ నల్లపురెడ్డి శ్రీచరణి తెలిపింది. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్స్‌ల వీడియోను లెక్కలేనన్ని సార్లు చూశానని చెప్పింది. యువరాజ్ సింగ్‌లా సిక్స్‌లు కొట్టడం తన కోరిక అని ఈ కడప అమ్మాయి తన మనసులోని మాటను బయట పెట్టింది. మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టులో నల్లపు రెడ్డి శ్రీచరణి కీలక సభ్యురాలు. ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ అద్వితీయమైన ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. అత్యుత్తమ ప్రదర్శన(3/41). దీప్తి శర్మ(19) తర్వాత భారత తరఫున సెకండ్ హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా నిలిచింది. ప్రత్యర్థికి పరుగులివ్వకుండా కట్టడి చేయడం శ్రీచరణి ప్రత్యేకత. ఫైనల్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పూర్తిగా శ్రీచరణిపైనే ఆధారపడింది. ఒక ఎండ్‌లో శ్రీ చరణితో కట్టడిగా బౌలింగ్ చేయించి.. మరో ఎండ్‌లో వికెట్ల కోసం హర్మన్ ప్రయత్నించింది. సౌతాఫ్రికా బ్యాటర్ బోష్‌ను శ్రీ చరణి డకౌట్‌గా పెవిలియన్ చేర్చిన తీరు అద్భుతం. 21 ఏళ్ల వయసులోనే ఎలాంటి ఒత్తిడి లేకుండా సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేసిన శ్రీ చరణి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఈ టోర్నీ ప్రారంభానికి ముందు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో శ్రీ చరణి తన ఆరాధ్య క్రికెటర్ ఎవరో చెప్పింది. యువరాజ్ సింగ్‌తో పాటు స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా తన ఫేవరేట్ క్రికెటర్లని తెలిపింది. 'క్రికెట్‌లో యువరాజ్ సింగ్, స్మృతి మంధాన, హర్మన్, జెమీమా అంటే నాకు చాలా ఇష్టం. యువరాజ్ సింగ్ ఆరు బంతుల్లో ఆరు సిక్సులు కొట్టిన వీడియో అయితే ఇప్పటివరకు ఓ లక్ష సార్లు చూడొచ్చు. ఎప్పటికైనా యువరాజ్ సింగ్‌లా సిక్సర్లు కొట్టాలనేది నా కోరిక. ప్రస్తుతానికైతే బౌలింగ్ పైనే ఫోక్స పెట్టాను. జట్టు అవసరానికి తగ్గట్టు బ్యాటింగ్‌లోనూ సత్తా చాటడానికి ప్రయత్నిస్తాను.'అని చెప్పుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్, కడప జిల్లాలోని యర్రంపల్లి గ్రామానికి చెందిన శ్రీచరణి అనూహ్యంగా క్రికెట్‌వైపు అడుగులు వేసింది. ఆమె జీవిత ప్రయాణం గురించి వింటే ప్రపంచకప్ గెలిపించడానికే ఆమె క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుందా అనిపిస్తోంది. శ్రీ చరణి తొలుత ఖోఖోలో జాతీయస్థాయిలో రాణించింది. అథ్లెటిక్స్‌లోనూ అవకాశం అందుకుంది. కానీ పదోతరగతి చదువుతున్న సమయంలో క్రికెట్‌పై ఉన్న మక్కువతో ఈ ఆటను కెరీర్‌గా ఎంచుకుంది. ముందుగా తన నిర్ణయాన్ని తండ్రి చంద్రశేఖర రెడ్డి, తల్లి రేణుక వ్యతిరేకించారు. కానీ కూతురు పట్టుదల చూసి ఆ దిశగా ప్రోత్సహించారు.



# మనశంకర వరప్రసాద్ బిజీ

సంక్రాంతి బరిలో 'మన శంకరవరప్రసాద్‌గారు'గా సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఈ మూవీ షూటింగ్ శరవవేగంగా సాగుతోంది. ఇప్పటికే చాలా పార్ట్ పూర్తయ్యింది. పాటలు కూడా మంచి రెస్పాన్స్ క్రియేట్ చేస్తున్నాయి. ఆయన టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ సినిమాని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఆదివారం నుంచి హైదరాబాద్‌లో క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్రారంభించుకుంది. చిరుతో పాటు ఫైటర్స్ బృందంపై తెరకెక్కిస్తున్న ఈ భారీ పోరాట ఘట్టానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ ÷-లక్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఈ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాలో హీరో వెంకటేశ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు.





# కియారా చెప్పేసింది కాస్కోండిక!

అలనాటి అందాల బాలీవుడ్ తార మీనా కుమారి బయోపిక్ కి రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. సిద్దార్ధ్ పి. మల్హోత్రా ఈ సినిమా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం స్టోరీ సహా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి ఈ ఏడాదిలోనే పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నారు. అయితే మీనా కుమారి పాత్రలో బాలీవుడ్ నుంచి ఏ నటి రంగంలోకి దిగుతుంది? అన్నది ఇంత వరకూ సరైన స్పష్టత లేదు. తొలుత కృతి సనన్ పేరు తెరపైకి వచ్చింది. అటుపై కియారా అద్వాణీ వెలుగులోకి వచ్చింది. కానీ అధికారికంగా ఎలాంటి కన్ఫర్మేషన్ లేకపోవడంతో నటి ఎవరు? అన్నది క్లారిటీ లేకుండా పోయింది. అటు మేకర్స్ గానీ..ఇటు నటీమణులు గానీ ఎవరూ స్పందించలేదు. తాజాగా ఈ ప్రచారంపై కియారా పూర్తి క్లారిటీ ఇచ్చేసింది. మీనా కుమారి పాత్రలో తానే నటిస్తున్నట్లు అధికారికంగా వెల్లడించింది. %-%కమల్ ఔర్ మీనా%-% టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో మీనా కుమారి భర్త కమల్ పాత్ర ఏ నటుడు పోషిస్తారు? అన్నది ఆసక్తికరం. ఇంత వరకూ ఆ పాత్రకు సంబంధించి ఎంపిక కూడా పూర్తి కాలేదు. కొంత మంది యువ నటుల పేర్లు పరిశీలిస్తున్నారు. ఈ పని మినహా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి.అయితే ఈ సినిమా మాత్రం వచ్చే ఏడాది ఆరంభంలోనే ప్రారంభించాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ లోగా మిగతా పనులు కూడా పూర్తి చేయనున్నారు. ఒక్కసారి మీనా జీవితంలోకి వెళ్తే... బాలీవుడ్లో ట్రాజెడీ క్వీన్ మీనా కుమారి కి పేరు గాంచారు. వృత్తి, వ్యక్తిగత జీవితం తెరిచిన పుస్తకం లాంటింది. నటిగా ఎన్నో క్లాసిక్ హిట్స్ తో తనకంటూ బాలీవుడ్ చరిత్రలో కొన్ని పేజీలు రాసిపెట్టారు.



# మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో: రష్మిక

మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో తెలుసుకోవాలని ఉందని నటి రష్మిక ఆసక్తిని వ్యక్తం చేసింది. రష్మిక కథానాయికగా రూపొందిన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. దీక్షిత్‌శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రష్మిక సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రస్తుతం పాన్ ఇండియా ఫిల్మ్స్ చేస్తున్నా. నేరుగా తమిళ మూవీ చేయడానికి కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చాలా వరకూ చర్చల దశలోనే ఉన్నాయి. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నా. నాకంటూ కొంతమంది బెస్టీస్ ఉన్నారు. పబ్లిక్‌లో వాళ్ల పేరు చెబితే నన్ను చంపేస్తారని అంటూ సరదాగా కామెంట్ చేశారు. మహేశ్‌బాబులో మీకు నచ్చేది ఏదని అడిగితే.. సర్‌కి ఎప్పటికీ వయసు అయిపోవడం లేదు. పైగా నానాటికీ వయసు తగ్గుతోంది. అది నాకు బాగా ఇష్టం. అదెలా సాధ్యమో నాకు తెలుసుకోవాలని ఉందని చిలిపిగా చెప్పింది. ది గర్ల్‌ఫ్రెండ్, థామా వీటిల్లో ఏ సినిమా చేయటం మీకు అత్యంత కష్టంగా అనిపించిందని అడగ్గా ది గర్ల్‌ఫ్రెండ్ మూవీయే అంటూ తెలిపింది.



# నానికి తల్లిగా సోనాలి కులకర్ణి

సోనాలి కులకర్ణికి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. మరాఠీ, హిందీ, గుజరాతీ, తమిళ, ఇంగ్లీష్ చిత్రాలలో నటించిన సోనాలీ కులకర్ణి ఏ పాత్ర చేసినా అందులోకి పరకాయ ప్రవేశం చేస్తుంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' మూవీలో సోనాలి కులకర్ణి కీలక పాత్రను పోషిస్తోంది. నవంబర్ 3 సోనాలి కులకర్ణి పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'ది ప్యారడైజ్' మేకర్స్ ఆమెకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సినిమా నుండి వచ్చిన 'రా స్టేట్ మెంట్' గ్లింప్స్ కు సోనాలి కులకర్ణి ఇచ్చిన వాయిస్ నూ ఎవ్వరూ అంత తేలికగా మర్చిపోరు. ఓ పెక్యులర్ మాడ్యుల్ లో సోనాలి కులకర్ణి 'రా' గా చెప్పిన డైలాగ్స్ డైనమేట్ మాదిరి పేలాయి. ఆ గ్లింప్స్ లోని వాయిస్ ను వింటే... నాని తల్లి పాత్రను సోనాలి కులకర్ణి చేస్తోందనే విషయం బోధపడుతుంది. ఇందులో ఆమె పాత్ర కూడా అద్భుతంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. చాలామంది సోనాలి కులకర్ణి నటిస్తున్న తొలి తెలుగు సినిమా 'ది ప్యారడైజ్' అనుకుంటారు కానీ ఆమె చాలా కాలం క్రితమే తెలుగులో మోహన్ కోడా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'ఎల్లమ్మ' అనే చిత్రంలో నటించింది. ఆ సినిమాలో నాజర్, రేవతి కీలక పాత్రలు పోషించారు.ఇక 'ది ప్యారడైజ్' విషయానికి వస్తే... ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్న ఈ మూవీలో మరో కీలక పాత్రను విలక్షణ నటుడు మోహన్ బాబు చేస్తున్నాడు. అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ సినిమా వచ్చే యేడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది.





# శివలో మోహన్‌బాబను రిజెక్ట్ చేసిన వర్మ

తెలుగు సినిమా చరిత్రను రాయాల్సి వస్తే, 'శివ'కు ముందు తర్వాత అంటూ పేర్కొంటారు సినీ విశ్లేషకులు. కేవలం తెలుగు మూవీపైనే కాదు, భారతీయ సినిమాలో ఒక ట్రెండ్‌ను సృష్టించింది. రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో నాగార్జున కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం కల్ట్ మూవీగా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అత్యాధునిక హంగులతో, 4కె విజువల్స్‌తో నవంబరు 14న ఈ మూవీ మరోసారి ప్రేక్షకులకు ముందుకు రానున్న సందర్భంగా ఈ ఆసక్తికర విషయాలు మీకోసం.. 'శివ' సినిమాలో నటించిన నాగార్జున, రఘువరన్, అమల ఇలా ఓ నలుగురైదుగురు మినహాయిస్తే, అందరూ కొత్తవారు. ఇందులోని ఓ పాత్ర కోసం విలక్షణ నటుడు మోహన్‌బాబు పేరును చిత్ర బృందం పరిశీలించింది. అటు దర్శకత్వశాఖతో పాటు, ఇతర టెక్నీషియన్స్ కూడా అప్పుడే ఇండస్ట్రీకి వచ్చారు. ఈ సినిమా కథా చర్చలు జరుగుతుండగా, రఘువరన్ దగ్గర రౌడీగా పనిచేసే గణెళిశ్ పాత్రకు ఎవరిని తీసుకోవాలా?అని చర్చిస్తుండగా, నిర్మాత అక్కినేని వెంకట్ మోహన్‌బాబు పేరును సూచించారు. హీరోకు వార్నింగ్ ఇచ్చే స్థాయి ఉండాలంటే అందరికీ తెలిసిన నటుడు అయితే బాగుంటుందని సలహా ఇచ్చారు. పైగా అప్పటికే ఆయన ప్రతినాయకుడిగా పలు పాత్రల్లో నటించి మెప్పించారు. ఆయనతో తనకున్న పరిచయంతో సులభంగా ఒప్పిస్తానని కూడా చెప్పారు. అయితే, ఇందుకు రాంగోపాల్‌వర్మ ససేమిరా అన్నారు. ఆ పాత్రలో మోహన్‌బాబును పెట్టుకుంటే ఆ సీన్ ఎఫెక్టివ్‌గా ఉండదని అన్నారట. అందుకు కారణం కూడా వర్మ చెప్పారు. 'తెలుగు ప్రేక్షకులకు మోహన్‌బాబు సుపరిచితులు. ఆయన నటన, డైలాగ్ డిక్షన్ ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి వ్యక్తి 'శివ' పాత్రకు వార్నింగ్ ఇస్తుంటే, ఆ పాత్రలో ప్రేక్షకుడికి మోహన్‌బాబు కనపడతారు తప్ప, కరుడుగట్టిన రౌడీ కనిపించడని వర్మ అన్నారట. దీంతో ఆ పాత్రలో విశ్వనాథ్ అనే నటుడుని తీసుకున్నారు. ఇక 'శివ'లో ఎలాంటి డూప్ లేకుండా నాగార్జున ఒక స్టంట్ చేశారు. లారీని పట్టుకుని సైకిల్‌పై వెళ్లడం. తనని చంపడానికి వచ్చిన రౌడీల నుంచి తప్పించుకునే క్రమంలో పాపను సైకిల్‌పై ఎక్కించుకుని నాగార్జున వెళుంటారు. అప్పట్లో అది అంత డేంజరస్ షాట్ అని వర్మకు అనిపించలేదట. సైకిళ్లపై వెళ్లేవాళ్లు చాలా మంది లారీ చైన్‌లు, బస్సులను పట్టుకుని వెళ్లడం గమనించిన ఆయన అలాంటి సన్నివేశాన్నే ఇందులోనూ తీశారు. నాగార్జున కూడా ఎలాంటి భయం లేకుండా ఆ షాట్ చేశారు. ఇక క్లైమాక్స్‌లో భవంతిపై జరిగే ఫైట్ సీన్‌లో గాలి ఎఫెక్ట్ కోసం పెద్ద ప్రొఫెల్లర్‌ను మోసుకుంటూ పది అంతస్తులు ఎక్కింది చిత్ర బృందం. ఈ ÷ట్ సీక్వెన్స్‌లో నాగార్జున, రఘువరన్ ఒకరి మెడను మరొకరు నొక్కుకుంటూ కనిపిస్తారు. ఈ సన్నివేశం తీసే సమయానికి రఘువరన్‌కు డేట్స్ కుదరలేదు. దీంతో నాగార్జున కనిపించే సీన్‌లో డూప్‌ను పెట్టి, హైదరాబాద్‌లో షూట్ చేయగా, రఘువరన్ కనిపించే సీన్‌ను చెన్నైలో తీశారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463